

ఓం నమో భగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర



సంపుటి : 6 సంచిక : 1 పుష్పం : 01-04 5-10-2000


**RAMANA BHASKARA**

**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**

PAGES : 16

**VOL: 6** **ISSUE: 1**

EDITOR
**P. S. RAMA RAJU**

EDITING
**P.H.V. SATYAVATHI (HYMA)**

**SUBSCRIPTION**
YEARLY : RS. 140
Each copy Rs. 10



ADDRESS
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
JINNURU - 534 265
W.G.Dt., A.P.



**PUBLISHER**
P.S.RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
ULLAMPARRU - PALAKOL
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - PALAKOL
☎ 08814 - 22438


## మీరు సృష్టించుకున్న పుస్తకాన్ని మీరే చదివి తరించండి

నేను దేహము అను చిజ్జడగ్రంధి (ముడి) వలన ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు భ్రమ కలుగును. దీని వలన అజ్ఞానపు భ్రాంతుల అతుకులబొంత అయిన మనస్సు ఉన్నట్లుగా తోచును. దేహ భ్రాంతి వలన తికమక ఏర్పడి, దానివలన వచ్చిన వాసనలు, తలంపుల పుట్ట మనస్సు. ఇదే మనచే సృజింపబడిన మన సొంత పుస్తకము. పదాలు అనేకములున్నా వాటికి ఆధారం కాగితం మాత్రమే అయినట్లు, ప్రపంచంలో అనేక రకాల మనస్తత్వాలు ఉన్నప్పటికీ, వాటికి ఆధారం తలంపులు లేని మౌనస్థితిలో ఉన్న సద్వస్తువు. మన దృష్టిని తలంపులనుండి, వాసనలనుండి ఉపసంహరించి వాటికి ఆధారము ఏది అని నిశ్చల మనోనేత్రముతో తీక్షణ దృష్టితో పరిశీలించగా, తలంపులు లేని సజీవ సుఖ స్వరూపము మనలో ఉప్పొంగును. అట్టి స్థితిలో స్థిరముగా ఉండుటకు ప్రయత్నించగా, ప్రయత్నించగా అది మనకు సహజమగును. ఇట్టి స్థితి గురుకృపవల్ల, వారి సన్నిధిలో మన ప్రయత్నము లేకుండా కలుగును. ఆ తరువాత అంతయు స్వప్నమువలె అనురక్తి లేకయే తోచును. అప్పుడు సుఖ దుఃఖములు అంటవు. అట్టి స్థితిని పొందుటకే మానవ జన్మ కలిగినది. చిత్తశుద్ధితో ప్రయత్నించి అందరు సుఖ స్వరూపులగుదురు గాక! ఇది భగవాన్ శ్రీ రమణ మహర్షి చేసిన ఆత్మబోధ.

....ఎడిటర్

సద్గురు శ్రీ నాన్నగారి జన్మదిన సంచికలో....

**సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు**


23-9-2000, జిన్నూరు .......................... 3
14-8-2000, చించినాడ .......................... 6
12-9-2000, బలిఘట్టం .......................... 9
10-9-2000, జిన్నూరు .......................... 11



భగవాన్



అరుణాచలం



సద్గురు

అరుణాచలం! అరుణాచలం! అరుణాచలం. ఇది నిశ్చలమైన జ్యోతి స్వరూపానికి స్థూలరూపము. ఇది భూమికి హృదయమై ఉన్నది. ఇది స్థూలబుద్ధి ఉన్నవారికి కొండగా, రాళ్ళగుట్టగా కనబడినను సూక్ష్మబుద్ధి కలవారికి జ్యోతి స్వరూపముగా వ్యక్తమగును. ఇది మృత్యుంజయుడైన శివుని దేహము. ఇది సిద్ధాంతము కాదు. ఇది యదార్ధము. జ్ఞాన సంబంధార్‌నకు, మాణిక్యవాచకర్‌నకు, భగవాన్ శ్రీ రమణ మహర్షికి ఈ కొండ జ్యోతి స్వరూపముగా వ్యక్తమయినది. ఈ కొండ వెలసిఉన్న ఊరు పేరు తిరువణ్ణామలై. ఇది మద్రాసుకు 180 కి.మీ.లు దక్షిణముగా ఉన్నది. ఈ పట్టణము శ్రీ చక్రమువలె నవద్వారములతో వెలసి ఉన్నది. ఇచ్చట శివుడు గిరిరూపములోను, లింగరూపములోను, సిద్ధరూపములోను ఉన్నాడు. కొండపైన ఉత్తర దిక్కున ఒక మర్రిచెట్టు క్రింద పరమేశ్వరుడు దేహధారియై సిద్ధరూపములో ఉన్నాడు. ఇచ్చట వెలసిన లింగం అగ్నిలింగం. అగ్ని జ్ఞానమునకు గుర్తు. జ్ఞానము ద్వారా సిద్ధి పొందుటకు ప్రయత్నించువారు ఈ క్షేత్రమునకు ఆకర్షింపబడుదురు. ఈ క్షేత్రమునకు వచ్చువారు గిరిని దర్శించి, గిరిప్రదక్షిణ చేయుదురు. ఈ క్షేత్రమునకు వచ్చినవారు ఒట్టిచేతులతో తిరిగి వెళ్ళరని నాస్తికులు ఆస్తికులుగను, ఆస్తికులు భక్తులుగను, భక్తులు జ్ఞానులు గను అగుదురని భగవాన్ చెప్పినారు. ఈ కొండలోపల ప్రత్యేకముగా ఒక నాగరికత ఉన్నదని, సిద్ధులు తపస్సు చేసుకొంటున్నారని, నదులు, తటాకములు, ఉద్యానవనములు, రహదారులు కలవని శ్రీరమణమహర్షి చూసి చెప్పినారు. ఈ కొండగాలి తగిలిన వారికి కొండమీద ఉన్న మూలికల ప్రభావము వలన కొన్ని భౌతిక వ్యాధులు ఉపశమించును. గిరి అనుగ్రహము వలన మానసిక ఆరోగ్యము పరిరక్షింపబడును. స్కాంద పురాణములో అరుణాచలగిరి విశిష్టత తెలుపబడి ఉన్నది. స్కందుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, సనత్‌కుమారుడు, జ్ఞానసంబంధార్, శ్రీరమణమహర్షి వీరికి బేధంలేదు. శివుని ఆజ్ఞచే మానవ శరీరము ధరించి మధురై వద్దగల తిరుచ్చులి అను గ్రామములో భగవాన్ శ్రీరమణమహర్షి 1879వ సం. డిసెంబరు 29వ తేది రాత్రి పునర్వసు నక్షత్ర లగ్నంలో సుందరమయ్యర్, అళగమ్మలకు జన్మించినారు. శ్రీరమణ మహర్షి 11వ ఏట సుందరమయ్యర్ దేహము విడిచినారు. అప్పుడు భగవాన్ మరణం గురించి అంతర్ముఖ దృష్టితో విచారణ మొదలు పెట్టినారు. 1896 జూలై 16వ తేదిన భగవాన్ మీనాక్షి గుడివద్ద చొక్కప్ప నాయకన్ వీధిలో ఉన్న తన పినతండ్రి సుబ్బయ్యర్ ఇంటిలో పై భాగమున ఉన్న గదిలో చదువుకొంటూ ఉండగా

తరువాయి 15వ పేజీలో.....